ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -319 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 6 మార్చి 2026




## టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చేరిన భారత్...

- బెతెల్ మెరుపు సెంచరీ వృథా
- ముంబై వేదికగా ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్లో భారత్ విజయం
- మొదట బ్యాటింగ్ చేసి 253 పరుగుల భారీ స్కోరు సాధించిన టీమిండియా
- భారత్ తరపున సంజు శాంసన్, ఇంగ్లండ్ తరపున బెతెల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆఖరి ఓవర్లో ఉత్కంఠ నడుమ 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

2లో.

## ఫ్యామిలీ ప్లానింగ్ నుంచి ఇకపై
# పాపులేషన్ కేర్

### మూడో బిడ్డను కనే దంపతులకు రూ.25 వేలు: ఏపీ సీఎం చంద్రబాబు



- కుటుంబ నియంత్రణ నుంచి పాపులేషన్ మేనేజ్‌మెంట్ వైపు ఏపీ అడుగులు
- 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం వృద్ధులే ఉండే ప్రమాదం
- పిల్లలు లేని వారికి ఐవీఎఫ్ ద్వారా ప్రభుత్వమే సాయం చేస్తుంది
- ముసాయిదా పాలసీపై నెల రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ

**అమరావతి,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -** జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోన్రూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత

మిగతా 2లో.

## యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు



- ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు
- చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం అని ఉద్ఘాటన
- ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన
- వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం
- విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం


**న్యూఢిల్లీ,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**
ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు.

మిగతా 2లో.

## మధ్యవర్తిత్వానికి మోడీ రెడీ

### ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోడీ ఫోన్

### యుద్ధంపై దౌత్యానికి పిలుపు



**న్యూఢిల్లీ,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**
మధ్యప్రాచ్యం సంక్షోభం వేళ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేశారు. యుద్ధం విషయంలో దౌత్యానికి మోడీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో మోడీ పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్‌పై అమెరికా,

మిగతా 2లో.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం

**హైదరాబాద్,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**
తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు మిగతా2లో...



మిగతా 2లో.

## జిల్లాల ప్రాతిపదికనే జడ్పీ ఎన్నికల నిర్వహణ

- స్థానిక సంస్థల స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి



**అమరావత్లి,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ ఎన్నికలను విభజించిన జిల్లాల ప్రాతిపదికన నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు .. ఇందుకు అనుగుణంగా కసరత్తు జరుగుతోందని.. పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీల పునర్విభజనపైనా న్యాయపరమైన అడ్డంకులు ఏవీ లేవని చెప్పారు.

మిగతా 2లో.

## విచారణకు హాజరైన ఐపీఎస్ సునీల్ నాయక్

- రఘురామ రాజు కస్టోడియల్ టార్చర్ కేసు..
- గుంటూరులోని సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో కొనసాగుతున్న విచారణ
- 9వ తేదీ వరకు కొనసాగనున్న విచారణ



అమరావతి **మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**
ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుపై 'కస్టడీలో హత్యాయత్నం' కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.

మిగతా 2లో.

## ముగిసిన నితీశ్ శకం

- రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్
- బీహార్ సీఎం పదవిని చేపట్టబోతున్న బీజేపీ!
- సీఎం రేసులో సామ్రాట్ , నిత్యానంద , దిలీప్ జైశ్వాల్



2లో.

## నగరాలు,పట్టణాల్లో వసతుల కల్పన

- పెరుగనున్న జానాభాకు అనుగుణంగా సౌకర్యాలు
- తాగునీరు, గృహవసతిపై ప్రత్యేక దృష్టి
- అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి **,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**
ఏపీలోని నగరాలు, పట్టణాల్లో జనాభా ప్రస్తుతం 36 శాతం ఉండగా, 2047 నాటికి 60 శాతానికి చేరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. దీనికి తగినట్లుగా సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించామని చెప్పారు. గురువారం ఏపీ శాసనసభలో పురపాలకశాఖ బడ్జెట్ రూ.14,538కోట్ల బ్జడెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో మంత్రి నారాయణ

మిగతా 2లో.

## రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ నామినేషన్

### అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు

- సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం
- అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే
- ఈ నెల 16న ఎన్నికలు.. నామినేషన్లకు నేడే చివరి రోజు





**హైదరాబాద్,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**
తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.

మిగతా 2లో.

## విచారణకు హాజరైన ఐపీఎస్ సునీల్ నాయక్

**మొదటిపేజీ తరువాయి**

ఈ కేసులో ఏడో నిందితుడిగా (A-7) ఉన్న బీహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ఎట్టకేలకు పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు ఆయన గుంటూరులోని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి, విజయనగరం ఎస్పీ దామోదర్ ఎదుట విచారణకు హాజరయ్యారు. నేటి నుంచి ఈనెల 9వ తేదీ వరకు సునీల్ నాయక్‌ను పోలీసులు సుదీర్ఘంగా విచారించనున్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, 2021 మే నెలలో నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేసి గుంటూరు సీఐడీ కార్యాలయానికి తరలించిన సంగతి తెలిసిందే. ఆ రోజు రాత్రంతా ఆయనను సీఐడీ కార్యాలయంలోనే ఉంచారు. ఆ సమయంలో సీఐడీ డీఐజీగా ఉన్న సునీల్ నాయక్, ఆ రాత్రి వేళ పలుమార్లు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయి. దీంతో, ఆయనను ఈ కేసులో ఏ-7గా చేర్చారు. విచారణకు రావాలంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఆయన హాజరు కాలేదు.

ఈ క్రమంలో, సునీల్ నాయక్ ను అరెస్టు చేసేందుకు పోలీసులు పాట్నా వరకు వెళ్లినా, సాంకేతిక కారణాల వల్ల తీసుకురాలేకపోయారు. అయితే, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సునీల్ నాయక్‌కు నిరాశ ఎదురైంది. విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో, ఆయన ఈరోజు విచారణకు హాజరయ్యారు. సాయంత్రం 5 గంటల వరకు సాగే ఈ విచారణలో ఆ రాత్రి జరిగిన పరిణామాలపై పోలీసులు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. 9వ తేదీ వరకు విచారణ కొనసాగనుంది.

### జిల్లాల ప్రాతిపదికనే
## జడ్పీ ఎన్నికల నిర్వహణ

**మొదటిపేజీ తరువాయి**

'స్థానిక సంస్థల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీ లో స్పష్టం చేశారు పవన్. అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేసే చర్యలను తీసుకున్నాం అన్నారు.. అలాగే రహదారుల విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం చెట్లను తొలగించేటప్పుడు అక్కడ ఎలాంటి ప్రత్యామ్నాయం తీసుకురావాలనే దానిపై పరిశీలన జరుపుతున్నాం అన్నారు.. పర్యావరణ ప్రేమికుడిగా ఈ విషయంలో అన్ని వైపులా ఆలోచించి పచ్చదనాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు.. కేవలం చర్యలు తీసుకోవడమే కాదు.. భవిష్యత్తులోనూ చెట్లను, వృక్షాలను సంరక్షించేలా బలమైన చట్టం తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నాం అన్నారు.. ఇది కఠినంగా అమలు చేస్తేనే పచ్చదనానికి భరోసా దొరుకుతుందన్నారు పవన్ కల్యాణ్. నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్నారు తప్పితే.. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం లేదన్నారు పవన్? సభ్యులు నా దృష్టికి తీసుకొచ్చారు. పచ్చదనం సంరక్షణకు సభ్యుల నిశిత దృష్టిని అభినందిస్తున్నాను. అదే విధంగా ఇక మీదట అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసేవాటికి, నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ వేసే పక్రియ అమలు చేయాలని భావిస్తున్నాం అన్నారు పవన్? నర్సరీల దగ్గర నుంచే దీనికి ప్రత్యేక వ్యవస్థను అమలు చేసేలా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తాం. అన్నారు.. బెంగళూరు నర్సరీల్లో అమలు చేస్తున్న అత్యాధునిక విధానాలను పరిశీలిస్తున్నాం.అన్నారు పవన్.. మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణకు తగిన ప్రాధాన్యం ఇస్తాం అన్నారు.

## మధ్యవర్తిత్వానికి మోడీ రెడీ

**మొదటిపేజీ తరువాయి**

ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్, అమెరికా మద్దతు గల గల్ఫ్ దేశాలపై విరుచుకుపడింది. గల్ఫ్ దేశాల్లో భారీగా ఆస్తులు ధ్వంసమయ్యాయి. దీంతో గల్ఫ్ దేశాధినేతలకు మోడీ ఫోన్ చేసి ఖండించారు. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు ఫోన్ చేసి యుద్ధం ముగింపునకు దౌత్యం నిర్వహించాలని కోరారు. 'ఈ రోజు నా స్నేహితుడు అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో మాట్లాడాను. పశ్చిమాసియా పరిస్థితి, చర్చలు, దౌత్యానికి సంబంధించి మా ఉమ్మడి ఆందోళనలను చర్చించాం. శాంతి, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి మేము దగ్గరగా పాల్గొనడం, ప్రయత్నాలను సమన్వయం చేయడం కొనసాగిస్తాం.' అని రాసుకొచ్చారు. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఈ సంభాషణ జరిగిందని.. ప్రపంచ నాయకులు సంయమనం, దౌత్యపరమైన చర్చలకు మోడీ పిలుపునిచ్చారు. గత నెల 28న ఇరాన్ అధ్యక్ష భవనంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేశాయి. దీంతో ఖమేనీ సహా కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు చనిపోయారు.

అనంతరం ఇరాన్ కూడా ప్రతీకారంగా దాడులకు దిగింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

## ముగిసిన నితీశ్ శకం
### రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్

పాట్నా,**మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**

బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీశ్ కుమార్, రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకుని జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. ఈ నేపథ్యంలో, బీహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది.ప్రస్తుత అంచనాల ప్రకారం, కొత్త ప్రభుత్వంలో బీజేపీ ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోనుంది. ఈ రేసులో ప్రధానంగా ముగ్గురు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వారు ఎవరంటే...?సామ్రాట్ చౌదరి: ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఓబీసీ (కుష్వాహా) సామాజికవర్గానికి చెందిన ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో పట్టు ఉండటం ప్లస్ పాయింట్.నిత్యానంద రాయ్: కేంద్ర మంత్రిగా ఉన్న నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. యాదవ సామాజికవర్గానికి చెందిన ఈయనను సీఎంగా చేయడం ద్వారా, ఆర్జేడీ (తేజస్వి యాదవ్) ఓటు బ్యాంకుకు గండి కొట్టాలని బీజేపీ భావిస్తోంది. అమిత్ షాతో నిత్యానంద రాయ్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.దిలీప్ జైశ్వాల్: బీహార్ మంత్రి దిలీప్ జైశ్వాల్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈయనకు పార్టీ అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**(మొదటి పేజి తరువాయి)**

పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.

విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్-ఎస్సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్

# యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు

**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు.

**కొత్త శకంలో భారత్-యూరప్ బంధం**

ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కీలక ఒప్పందాలపై సంతకాలు**

ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు మరియు రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్-టు-స్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

## రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ నామినేషన్

**మొదటిపేజీ తరువాయి**

అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారికంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది.

ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.

ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రాయమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఫ్యామిలీ ప్లానింగ్ నుంచి ఇకపై పాపులేషన్ కేర్

**మొదటిపేజీ తరువాయి**

కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చేరిన భారత్..

**న్యూఢిల్లీ,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -**

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్లో పరుగుల వరద పారింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ హైస్కోరింగ్ సమరంలో ఇంగ్లండ్ పై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఇంగ్లండ్ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో పోరాడినప్పటికీ, ఆఖరి ఓవర్లో రనౌట్ రూపంలో వెనుతిరగడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి.254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5), కెప్టెన్ బట్లర్ (25), హ్యారీ బ్రూక్ (7) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో జాకబ్ బెతెల్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. అతనికి విల్ జాక్స్ (35) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ఒకానొక దశలో ఇంగ్లండ్ గెలిచేలా కనిపించింది.

అయితే ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరం కాగా, శివమ్ దూబే బౌలింగ్ కు దిగాడు. మొదటి బంతికే డేంజర్ మ్యాన్ బెతెల్ రనౌట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. జోఫ్రా ఆర్చర్ చివర్లో వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే ఆలస్యం కావడంతో ఇంగ్లండ్ 246 పరుగులకే పరిమితమైంది. మొత్తమ్మీద ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2 వికెట్లు తీయగా, బుమ్రా, అర్ష్‌దీప్, అక్షర్, వరుణ్ తలో వికెట్ పడగొట్టారు.

అంతకుముందు, టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సంజు శాంసన్ ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ (39), శివమ్ దూబే (43) దూకుడుగా ఆడగా, చివర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21), హార్దిక్ పాండ్యా (27) మెరుపులతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ 61 పరుగులు సమర్పించుకోగా, జాక్స్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు.

ఈ విజయంతో భారత్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్ లో టీమిండియా వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. 2024లో టీమిండియా ఛాంపియన్ గా నిలవడం తెలిసిందే. ఇక, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా.... న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టైటిల్ సమరం మార్చి 8న అహ్మదాబాద్ లో జరగనుంది.

## నగరాలు,పట్టణాల్లో వసతుల కల్పన

**మొదటిపేజీ తరువాయి**

ప్రతిపాదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెత్త సేకరణ, నిర్వహణ, నీటి పునర్వినియోగం, ప్రతి ఒక్కరికీ ఇళ్లు, రోడ్లు, ఆసుపత్రులు, శ్మశానాలు వంటి అంశాలపై దృష్టి సారించామని మంత్రి వివరించారు. ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో 2100 ఎంఎల్‌డీ తాగునీరు సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా డంపింగ్ యార్డుల్లోని చెత్తను పూర్తిగా క్లియర్ చేస్తున్నామని.. జూన్ నాటికి అన్ని డంపింగ్ యార్డులు శుభ్రంగా తయారవుతాయని వెల్లడించారు. గతంలో 5 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని 2.65 లక్షలకు కుదించి, రంగులు మార్చిందన్నారు. ఇళ్లు కట్టకుండానే బిల్లులు చేసిందని విమర్శించారు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం రూ.4,451 కోట్లు హడ్కో రుణం మంజూరైందని.. ఉగాది నాటికి లక్ష టిడ్కో ఇళ్లు సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీలకు పన్నుల రూపంలో వచ్చిన రూ. 3,500 కోట్లను వైసీపీ దారి మళ్లించిందని మంత్రి ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పన్ను డబ్బులను సంబంధిత మున్సిపాలిటీల్లోనే ఖర్చు చేసుకునేందుకు అనుమతించామని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. ఆపై మున్సిపల్ బడ్జెట్ గ్రాంట్లను శాసనసభ ఆమోదించింది. పరిశుభ్రమైన వాతావరణంలో 205 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. వీటి ద్వారా 3.07 కోట్ల మంది అల్పాహారం, 3.64 కోట్ల మంది భోజనం, 1.59 కోట్ల మంది రాత్రి భోజనం తీసుకున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మరో 75 క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నగరాలు, పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతులను సులభతరం చేశామన్నారు. వివిధ శాఖల ఎన్‌ఓసీలను సింగిల్ విండో విధానంలో మంజూరు చేస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని.. తణుకులో రూ. 691 కోట్లు, తిరుపతిలో రూ.147 కోట్లు కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. విజిలెన్స్ విచారణ తర్వాత సమస్య పరిష్కారమవుతుందని మంత్రి తెలిపారు. ఃరాజధాని అమరావతిని వైసీపీ మూడుముక్కలాటతో నాశనం చేసిందని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టర్ల పాత బిల్లులు క్లియర్ చేశామని, మళ్లీ కొత్త టెండర్లు పిలిచి పనులు అప్పగించామని తెలిపారు. వర్షాలు ముగిసిన తర్వాత పనులు వేగంగా జరుగుతున్నాయని.. రాబోయే మూడేళ్లలో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలు ఈ నెలలో పూర్తవుతాయని అన్నారు. మిగతా అధికారుల భవనాలు రెండు నెలల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు.

# అవగాహన, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

## ఏ పీ ఎస్ సి డబ్ల్యు ఏ రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాసులు

**అనంతపురం సంక్షేమం, మార్చి 05,( రిపబ్లిక్ న్యూస్ ):** అవగాహన పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ప్రపంచ వారసత్వ వారోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో "హెరిటేజ్ వాక్, క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఈ వారసత్వ యాత్ర ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభమై కోర్ట్ రోడ్ మీదుగా పీస్ మెమోరియల్ హాల్ వరకు కొనసాగింది.

**ఆరోగ్యకరమైన జీవనశైలికి నడక ఎంతో ముఖ్యం**

ఈ సందర్భంగా ఏ పీ ఎస్ సి డబ్ల్యు ఏ రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాసులు మాట్లాడుతూ పురావస్తు శాఖ ఇలాంటి కార్యక్రమాల ద్వారా నగరంలోని చారిత్రక, పురావస్తు ప్రాధాన్యత గల కట్టడాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో శుభపరిణామకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో చారిత్రక స్పృహ పెంపొందించి మన వారసత్వ సంపదను సంరక్షించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. అలాగే ప్రస్తుత కాలంలో ఒత్తిడితో




కూడుకున్నజీవితం అయినందు వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలికి నడక ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అందులో భాగంగాఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశం అందించారు. అనంతరం నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి,




పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు, పురావస్తు శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకుగాను పురావస్తు శాఖ సహాయ సంచాలకులు యం. స్వామి నాయక్, సిబ్బందిని అభినందించారు.

# ఓర్వకల్లు మండలంలో సీఈఓ నాసరా రెడ్డి ఆకస్మిక తనిఖీలు

**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



గురువారంరోజు ఓర్వకల్లుమండల స్పెషల్ ఆఫీసర్ సీఈఓ జెడ్పి సీఈవో నాసారా రెడ్డి మొదటగా హౌస్ టాక్స్ కలెక్షన్ పనితీరు గురించి ఓర్వకల్ సచివాలయమును సందర్శించడం జరిగినది, తదుపరి జడ్పీహెచ్ స్కూల్ నందు స్టాక్ రిజిస్టర్స్ మరియు మిడ్ డే మీల్స్ చెక్ చేయడం జరిగినది బాలికల వెల్ఫేర్ హాస్టల్ పనితీరును గమనించడం జరిగినది ఓర్వకల్లు ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించి అక్కడ డాక్టర్లు మరియు సిబ్బంది వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే రోగులను పరామర్శించడం జరిగినది తదుపరి టాక్స్ కలెక్షన్ ఇంటింటికి వెళ్లి టాక్స్ కలెక్షన్ చేయడం జరిగినది తదుపరి అంగన్వాడి సెంటర్స్ విజిట్ చేసి అక్కడ అంగన్వాడి సిబ్బందితో స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేయడం జరిగినది మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఓర్వకల్లు నందు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో హౌసింగ్ ఉగాది నాటిక అంతా ఇల్లు కట్టుకునే లాగా బెనిఫిసిస్ ని ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్కు ఆదేశాలు జారీ చేయడం జరిగినది ,ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగా అనసూయ మరియు ఏపీవో మద్దేశ్వరమ్మ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ పాల్గొనడం జరిగినది

# ఆడబిడ్డల రక్షణకు రక్షణ కవచంగా అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం..

**- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు..**

**- రిజర్వ్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థినులకు వివిధ పోటీల నిర్వహణ..**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -** మదనపల్లి :- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం మహిళా భద్రతపై వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగానే రాయచోటిలోని డైట్ కళాశాలలో విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. "మహిళల భద్రత కేవలం చట్టాల ద్వారానే కాకుండా, సమాజం యొక్క ఆలోచనా దృక్పథం మారినప్పుడే సాధ్యమవుతుందని" రిజర్వ్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. మహిళల రక్షణలో పోలీసు వ్యవస్థ మరియు సామాజిక బాధ్యత ప్రాధాన్యతను వారు విద్యార్థినులకు వివరించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని రిజర్వ్ పోలీసు అధికారులు అత్యంత క్రమశిక్షణతో,






సమర్థవంతంగా ఆర్గనైజ్ చేశారు. విద్యార్థినులలో సామాజిక స్పృహ పెంపొందించేలా వివిధ పోటీలను నిర్వహించారు..

**చిన్నారులకు..**

'మంచి స్పర్శ - చెడు స్పర్శ' ( గుడ్ టచ్ - బ్యాడ్ టచ్) అంశంపై పెయింటింగ్ మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.

**కళాశాల యువతులకు..**

"మహిళా రక్షణలో పోలీసు మరియు సమాజం పాత్ర" "మారుతున్న ఆలోచనా ధోరణి" అనే అంశాలపై వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో రిజర్వ్ ఇన్స్ పెక్టర్ లు వి.జె. రామకృష్ణ, కె. సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ఐ



ఏ. శ్రీనివాసులు క్రియాశీలక పాత్ర పోషించారు. డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. నరసింహారెడ్డి, ఇతర సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ తీసుకుంటున్న ఇటువంటి చర్యలు సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నాయి..

# రాయలసీమ మహిళ సంఘ్ ద్వారా చాకలి రంగన్న లక్ష్మీదేవి కుటుంబానికి చిన్న సహాయం

**- రాయలసీమశకుంతల**

**కర్నూలు ప్రతినిధి, మార్చి 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



గురువారం రోజుగణేష్ నగర్ కొట్టాలలో నిన్న అనగా బుధవారం నాడు అగ్ని ప్రమాదం జరిగింది. కరెంటు తీగలు ఇంటిపై పడడం వల్ల షాక్ సర్కులేషన్ జరిగి చాకలి రంగన్న గారి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. వారు కట్టుబట్టలతో బయట పడ్డారు. ఇంటిలో ఉన్న సామాన్లు మొత్తము ఖాళీ బూడిద అవడం జరిగింది. ఈ విషయం గ్రూపుల ద్వారా తెలుసుకొని రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ శకుంతల గణేష్ నగర్ వెళ్లి వారితో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పి, మా సంఘం తరుపున ఆరు దుప్పట్లు నాలుగు చీరలు ఇవ్వడం జరిగింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మానవత్వ దృష్టితో మనకు చేతనైన సహాయం చేయాలి అన్నారు. సహాయం ఎంత చిన్నదైనా ఇప్పుడు వారి అవసరాలకు ఉపయోగపడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమి, శివరాం సుబ్బయ్య పాల్గొన్నారు

# శ్రీ మారెమ్మ తల్లి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే

**గడివేముల ప్రతినిధి, మార్చి 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



గురువారం రోజున పాణ్యం నియోజవర్గం గడివేముల మండలం ; కరిమద్దెల గ్రామ నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న శ్రీ పోతురాజు సహిత శ్రీ మారెమ్మ తల్లి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కరిమద్దెల గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ వ్యవస్థే అపురూప కళాఖండం..

**- మనస్పర్థలతో బంధాలను విచ్ఛిన్నం చేసుకోవద్దండి..**

**- మదనపల్లిలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**

**- మార్చి 8న మహిళా రక్షణే ధ్యేయంగా భారీ 'వాకథాన్' పోస్టర్ ను ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరణ..**




**ఏపీ బ్యూరో, మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) -** మదనపల్లి :- "సృష్టిలో ప్రకృతి తీర్చిదిద్దిన అత్యంత అద్భుతమైన కళాఖండం కుటుంబ వ్యవస్థ. కాలం పరీక్ష పెట్టినప్పుడు, ఒడిదుడుకులు ఎదురైనప్పుడు మనిషికి కొండంత అండగా నిలిచేది కేవలం కుటుంబం మాత్రమే"నని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం మదనపల్లి డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్' ను ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జీవిత ప్రయాణంలో మనసును, ఆత్మగౌరవాన్ని, కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ త్యాగం చేయకూడదని హితవు పలికారు. చిన్న చిన్న కారణాలతో విడిపోతున్న కుటుంబాలను కలిపి, గృహ సంబంధిత సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడమే ఈ కౌన్సిలింగ్ సెంటర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి, పలువురు సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మరొక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మరియు పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.

**మహిళా చైతన్యానికి '2కే వాకథాన్'..**


**8న మదనపల్లిలో భారీ నడక..ఎస్పీ వెల్లడి**

ఆడబిడ్డల రక్షణే ప్రథమ కర్తవ్యంగా, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచేందుకు పోలీసు యంత్రాంగం నడుం బిగించింది. మహిళా భద్రతపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 8 వ తేదీ ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మదనపల్లి పట్టణంలో భారీ '2కే వాకథాన్' నిర్వహించనున్నట్లు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం 7 గంటలకు బీటీ కళాశాల మైదానం నుంచి చైతన్య యాత్ర ప్రారంభమవుతుందని మహిళలు ఇంట్లో ఎంత సురక్షితంగా ఉంటారో, బయట కూడా అంతే ధైర్యంగా స్వేచ్ఛగా తిరిగేలా భరోసా కల్పించడమే ఈ నడక లక్ష్యమని సుమారు 5 వేల మంది విద్యార్థినులు, గృహిణులు, ఉద్యోగినులు పాల్గొనేలా ఏర్పాట్లు చేశామని ఎస్పీ వెల్లడించారు. మదనపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శక్తి టీమ్ సమన్వయంతో సాగే ఈ చైతన్య యాత్రలో పాల్గొనే









వారందరికీ తాగునీరు, అల్పాహార వసతి కల్పించడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 10 ప్రత్యేక బహుమతులు అందజేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా పోలీసులు, శక్తి టీమ్ సభ్యులు పాల్గొంటారు. మహిళా శక్తిని చాటిచెప్పే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు..

# నన్నూరుపశువుల మేపు దగ్ధమై నష్టపోయిన రైతన్నకు ఆర్థిక సాయం అందించిన టిడిపి నేతలు



**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 05 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండల పరిధిలోనన్నూరు గ్రామంలో పశువుల మేత కు ఏర్పాటు చేసిన గడ్డివాము దగ్ధమై నష్టపోయిన సన్యాసి నాగన్నకు ఎమ్మెల్యే గౌరు చరిత గౌరు వెంకట రెడ్డి సూచన మేరకు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కాజమియ్య,టిడిపి నాయకులు,కె చంద్రశేఖర్ రెడ్డి, తలారి విజయుడు, శ్రీపతి బుజ్జప్ప, కృష్ణారెడ్డి, పట్టేలా మద్దిలేటి,సన్యాసి అయ్యన్న,జనసేన వేణు, షెరా,బాధిత రైతు నాగన్నకు రూ. 16 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రైతు నాగన్న మాట్లాడుతూ టిడిపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, టీడీపీ నాయకులు మాట్లాడుతూ రైతుకు జరిగిన నష్టాన్ని కొంత మేర తగ్గించేందుకు తమ వంతుఆర్థిక సహాయం అందజేసినట్లు వారు తెలిపారు.

# రుసుము చెల్లిస్తేనే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు

### ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత



**అనంతపురం వైద్యం, మార్చి 05, ( రిపబ్లిక్ న్యూస్ ):** జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు కావలసిన వారు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు తగిన రుసుము చెల్లించాల్సి ఉంటుందని అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత గురువారం తెలిపారు.

**బిడ్డ పేరు నమోదుకు రూ.250 రుసుం చెల్లింపు**

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ జనన, మరణ రిజిస్ట్రేషన్ రూల్స్ జీఓ ఎంఎస్ నెంబర్ 28 ప్రకారం హెల్త్, మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 2026 ఫిబ్రవరి 17న ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రం కావాలసిన వారు రూ.50 రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జనన ధ్రువీకరణ పత్రంలో బిడ్డ పేరు (పుట్టిన ఒక సంవత్సరం తర్వాత) నమోదుకు రూ.250 రుసుం చెల్లించాలని వివరించారు.

**ఏడాది ఆలస్యానికి రూ.500 చొప్పున రుసుం చెల్లింపు**

జనన, మరణ అదనపు పత్రాల కోసం ఒక్కో కాపీకి కొరకు రూ.50 చొప్పున ఎన్ని కాపీలు అవసరమైతే అన్ని రూ.50లు చెల్లించాలని పేర్కొన్నారు. జనన, మరణ రిజిస్టర్ లో మొదటి సంవత్సరం శోధనకు రూ.50, ప్రతి అదనపు సంవత్సరం శోధనకు రూ.25 చెల్లించాలని ఆర్.ఎం.ఓ హేమలత తెలిపారు. జనన, మరణ వివరాల నమోదు ఆలస్యమైతే 21 రోజుల నుంచి 31 రోజుల లోపు రూ.25, ఆలస్య రుసుం, 31 రోజుల నుంచి ఏడాదిలోపు కాలానికి రూ. 250, ఏడాది ఆలస్యానికి రూ.500 చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# బోయకొండ దేవస్థానం కు వేలంపాట ద్వారా రూ.3,08,61,000



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 05 రిపబ్లిక్ న్యూస్**

బోయకొండ గంగమ్మకు వేలం పాటల ద్వారా రూ. 3,08,61,000/-లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. గురువారం ఆలయంలో సంవత్సర కాలం పాటు కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కుకు వేలం నిర్వహించగా రూ 54.70 వేలు తలనీలాలు సేకరించుకునే హక్కుకు రూ 27.15 లక్షలు పెద్ద భోగం చిన్న భోగం స్వీకరించుకునే హక్కుకు రూ 88.20 లక్షలు కొండ కింద టోల్గేట్ నిర్వహించుకునే హక్కుకు రూ 73 లక్షలు మరియు 15 శాతం జీఎస్టీ, చీరలు, రవికలు సేకరించుకునే హక్కుకు రూ. 47.06 లక్షలు ,సెల్ఫోన్ లగేజీ భద్రపరుచుటకు రూ 18.20 లక్షలు ఆదాయంగా సమకూరిందని ఆయన వివరించారు.ఈ వేలం పాటలలో చిత్తూరు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏసి చిట్టెమ్మ,పుంగనూరు రూరల్ సిఐ సాయిప్రసాద్, ఎస్ఐ చిన్న రెడ్డప్ప, ఆలయ అధికారులు ,అర్చక సిబ్బంది, పాల్గొన్నారు

# లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

### తిరుమలకు కాలినడకన చేరుకున్న కవిత

### త్వరలోనే రాజకీయ పార్టీ ఏర్పాటు

### తెలంగాణ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతామని ప్రకటన




**తిరుపతి,మార్చి 05 రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

---

# మహిళా దినోత్సవ వారోత్సవాలు

### : డిపిఓ కార్యాలయంలో ఉత్సాహంగా ఆటల పోటీలు

### మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 5 )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా పర్యవేక్షణలో గురువారం డిపిఓ కార్యాలయ సిబ్బందికి ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని టగ్ ఆఫ్ వార్, షాట్ పుట్,



త్రో బాల్/టెన్నికాయిట్, మ్యూజికల్ చెయర్స్ వంటి ఆటలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర సహకారం, స్నేహభావాన్ని పెంచడానికి దోహదపడినట్లు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారతకు, వారి ఆరోగ్యం మరియు సంతోషానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో విజయలక్ష్మి, డిపిఓ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది, ఆర్ఐ నారాయణ, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అడవులకు నిప్పులు పెడుతున్న దుర్మార్గులకు ఏం పోయే రోగం..


### - ఒక వారం వ్యవధిలోనే మూడు కొండలు అగ్గికి ఆహుతి..

### - నిద్రా వ్యవస్థలో అటవీశాఖ.. - తాజాగా కనుగొండకు నిప్పు..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్) - మదనపల్లి :-** అడవులంటేనే ప్రకృతికి వైపరీత్యాలు. అడవులు అందాలకు నిలవెత్తు సాక్ష్యాలు. వన్యప్రాణులకు ఆశ్రయాలు. కానీ వేసవి వచ్చిందంటే చాలు అడవులకు నిప్పులు పెట్టి రాక్షసానందం పొందుతున్నది ఎందరో. ఆ అగ్గికి ఎన్నో జీవరాసులు ఎన్నో వన్యప్రాణులు మాడి మసైతాయి. కొందరు చేస్తే పని వల్ల వేలాది ఎకరాలు అగ్గి కి ఆహుతవుతాయి. భగభగమని కాలుతున్న మంటలతో అడవి మొత్తం కాలి బూడిదవుతుంది. ఎండిన చెట్లే కాకుండా మొక్కలు కూడా కాలిపోతాయి. అందులో ఉంటున్న వన్య ప్రాణులు ప్రాణాలను కాపాడుకొనేందుకు పరుగులు తీస్తాయి. ఓ వైపేమో మండు వేసవి. మరోవైపేమో ఎండ తీవ్రత కారణంగా ఉవ్వెత్తున ఎగిసి పడే మంటలు వేగంగా వ్యాప్తి చెందుతాయి. మంటలను అదుపులోకి తీసుకురావడానికి అటవీ శాఖ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. ప్రకృతి సంపదయిన అడవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అడవుల్లో మంటలు వెలిగించడం, కావాలని వెలిగించటం వల్ల ఎంత ఆపద వస్తుందో అడవి ఎన్ని ఎకరాలు దహనమవుతుందో వాళ్ల ఆనందానికి ఎన్ని జీవరాసులు వన్యప్రాణులు బలవుతాయో చెప్పక మానదు. ఇదే వారంలో తంబళ్లపల్లి నియోజకవర్గంలో మూడు అత్యంత ప్రాముఖ్యత పొందిన కొండలకు నిప్పు పెట్టారు. వేలాది ఎకరాలు అగ్గి కి అహుతయ్యాయి. వీటిని నివారించాల్సిన అటవీ శాఖ అధికారులు నిద్ర మత్తులో జోగుతున్నారా. వేలాది రూపాయలు జీతం తీసుకుంటూ ఇంత అలసత్వమా. వేసవిలో అడవులను పర్యవేక్షించాల్సిన అవసరం లేదా అంటూ గ్రామస్తులు



అటవీశాఖ అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికే ఆంధ్ర ఊటీగా పిలవబడుతున్న హార్సిలీ హిల్స్ కొండను దగ్ధం చేశారు. ఆపై గట్టుకొండను ఆహుతి చేశారు. ఇప్పుడు తాజాగా ములకలచెరువు కే వన్నెలాంటి కనుగొండను దహనం చేశారు. దహనం చేసేవారికి ఏమి లాభం. అడవులను అగ్గిపాలు చేస్తే వాళ్లకు వచ్చే లాభమేంటని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొండలకు నిప్పు పెట్టే వాళ్లను గుర్తించి వారికి తగిన శిక్ష విధించాలని అడవులు కొండలు ప్రతి ఒక్కరి సొంతమని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇకనైనా అడవులకు, కొండలకు నిప్పులు పెట్టే క్రూర చేష్టలను మానుకోవాలని ఆశిద్దాం..



# తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

### దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లను మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు

### తెలంగాణ గవర్నర్‌గా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నియామకం

### ప్రస్తుత తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ

### ఢిల్లీ మరియు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ల స్థానాల్లోనూ మార్పులు



**మార్చి 05 రిపబ్లిక్ న్యూస్**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లను బదిలీ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 5న వెలువడిన తాజా ఉత్తర్వుల ప్రకారం.. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు.

ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ పదవిలో మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివ ప్రతాప్ శుక్లాను తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమించారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా వ్యవహరించిన జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేశారు.

**ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎల్జీల బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి:**

ఢిల్లీ: లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వినయ్ కుమార్ సక్సేనాను లడఖ్ ఎల్జీగా పంపగా, ఆయన స్థానంలో ఢిల్లీ కొత్త ఎల్జీగా తరంజిత్ సింగ్ సంధును నియమించారు.

తమిళనాడు: కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడు గవర్నర్‌గా బదిలీ చేశారు.

పశ్చిమ బెంగాల్: తమిళనాడు గవర్నర్‌గా ఉన్న ఆర్.ఎన్. రవిని పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించారు.

లి హిమాచల్ ప్రదేశ్: లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న కవిందర్ గుప్తాను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు.

లి బీహార్: లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్‌ను బీహార్ గవర్నర్‌గా నియమించారు.

లి నాగాలాండ్: నంద్ కిశోర్ యాదవ్‌ను నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు.

రాష్ట్రపతి ఆమోదంతో ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వచ్చాయి. పరిపాలనా సౌలభ్యం, వ్యూహాత్మక కారణాల దృష్ట్యా ఈ మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన గవర్నర్లు త్వరలోనే ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ప్రజలను ముంచే ..
# మూసీ అభివృద్ధి తగదు !



**మార్చి 05 రిపబ్లిక్ న్యూస్**
అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ దానికి పాలకుల దూదరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.



# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

## దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే -అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు

వాషింగ్టన్,**మార్చి 05 రిపబ్లిక్ న్యూస్**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై



విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

# వెలిగొండ @30 ఏళ్లు

**అనేక కారణాలతో ఇప్పటికీ పూర్తి కాని ప్రాజెక్ట్**
**తానే శంకుస్థాపన చేసినట్లు చంద్రబాబు వెల్లడి**
**మళ్లీ తానే పూర్తి చేస్తానంటూ ఎక్స్ వేదికగా ప్రకటన**

**అమరావతిమార్చి 05 రిపబ్లిక్ న్యూస్**
వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి నేటికి 30 ఏళ్లు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కీలక ప్రకటన చేశారు. 30 ఏళ్ల క్రితం 1996 మార్చి 5న తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన రోజును గుర్తుచేస్తూ.. ఇప్పుడు పనులను పూర్తి చేసి నీటిని అందించే అవకాశం తనకే వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 1996 మార్చి 5.... ఆ రోజు తనకు ఇంకా గుర్తుందన్నారు సీఎం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతాల్లో తీవ్రమైన తాగు, సాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే.. వారి కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం తొలి అడుగు వేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో.. జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని వినియోగించుకునే ఆలోచనతో 30 ఏళ్ల క్రితం ఇదే రోజున అంటే 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తాను వెలిగొండ ప్రాజెక్టుకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. అనేక కారణాలతో తరువాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలైన వెలిగొండ పనులను మళ్లీ 2014-19 మధ్య వేగవంతం చేశామన్నారు సీఎం. ప్రాజెక్ట్ కోసం రూ.1,414 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం పేరుతో ప్రజలను మోసం చేసి నవ్వులపాలు అయ్యిందని సీఎం అన్నారు. 2024లో



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. రూ.140 కోట్లతో పెండింగ్ బిల్లులు క్లియర్ చేశామని, రూ.585 కోట్లు నిర్మాణంపై ఖర్చు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని అన్నారు .రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది జులై నాటికి తొలి ఫేజ్ పనులు పూర్తి చేసి వెలిగొండకు కృష్ణా నీళ్లు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 2027-28 నాటికి ఫేజ్-2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. దశాబ్దాల కలను నిజం చేసి, కరువు ప్రాంతంలో ప్రతీ ఎకరానికి నీళ్లిచ్చి రైతన్న జీవితాలు మారుస్తామని.. హార్టికల్చర్ సాగుతో జీవన ప్రమాణాలు పెంచుతామని చెప్పారు. 'వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే' అని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

# అమెరికా కోసం భారత నావికాదళం

**అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్**
**వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం**




న్యూఢిల్లీ,**మార్చి 05 రిపబ్లిక్ న్యూస్** మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# మరోమారు సోనూసూద్ ఉదారత

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి వసతి ఆఫర్

ముంబై,**మార్చి 05 రిపబ్లిక్ న్యూస్**



కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.

# ఇది నిధి వేట కాదు.. అంతకుమించి!

ఒళ్లు గగుర్పొడిచేలా నాగచైతన్య 'వృషకర్మ'..

యువసామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వృషకర్మ'. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్న ఈ వీడియో, సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇది కేవలం నిధి వేట చుట్టూ తిరిగే అడ్వెంచర్ సినిమా మాత్రమే కాదని, దుష్టశక్తులతో కూడిన ఒక మైథలాజికల్ థ్రిల్లర్ అని ఈ గ్లింప్స్ స్పష్టం చేసింది. విడుదలైన వీడియోలో ఒక దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి ఒక మనిషి కన్ను పొడిచినట్టు చిత్రపటం గీస్తాడు. అది పూర్తవగానే అతని నోటి నుంచి గబ్బిలం లాంటి భయంకర జీవి బయటకు వచ్చి, ఆ చిత్రపటంలో ఉన్నట్టే ఒక వ్యక్తిని చంపేస్తుంది. "ఒక సాటిలేని శక్తి మేల్కొన్నప్పుడు... సృష్టి దాని గమ్యం తప్పినప్పుడు... విధి తన దారిని తానే ఎంచుకుంటుంది" అనే వాయిస్ ఓవర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ వీడియోలో నాగచైతన్య, మీనాక్షి చౌదరి, జయరాం పాత్రలను కూడా పరిచయం చేశారు.

ఈ సినిమాపై నాగచైతన్య గతంలో చెప్పిన మాటలను ఈ గ్లింప్స్ నిజం చేస్తోంది. "ఇది భారీ వీఎఫ్ఎక్స్‌తో కూడిన మైథలాజికల్ థ్రిల్లర్. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్పాన్‌లో సినిమా చేయలేదు" అని చైతన్య గతంలో పేర్కొన్నారు. ఇప్పుడు విడుదలైన వీడియో చూస్తే ఆయన చెప్పింది నిజమేననిపిస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ), సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నీల్ డి కున్హా సినిమాటోగ్రఫీ, అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.






## వారం ముందే ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఒకేసారి రెండు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ఈ నెల 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని, ఇప్పుడు వారం ముందుకు జరిపి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "మా ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద భారీ సంబరాలు మొదలుపెట్టడానికి వారం ముందే వస్తున్నారు" అంటూ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. విడుదల తేదీ మార్పునకు ఒకరోజు ముందే ఈ చిత్ర బృందం మరో కీలక ప్రకటన చేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) పనిచేస్తుండగా, ఇప్పుడు నేపథ్య సంగీతం (దీ+వీ) బాధ్యతలను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు అప్పగించినట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేయనుండటం విశేషం. ఈ మార్పుపై మైత్రీ మూవీ మేకర్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టతనిచ్చింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి వచ్చిన పాటలకు అద్భుతమైన స్పందన వచ్చిందని, డీఎస్పీ అద్భుతమైన పాటలు ఇచ్చారని ప్రశంసించింది. అయితే, నేపథ్య సంగీతం కోసం డీఎస్పీకి ఫైనల్ రీల్స్ పంపడంలో తమ వైపు నుంచి ఆలస్యం జరిగిందని నిర్మాణ సంస్థ అంగీకరించింది. దీనివల్ల ఆయన ఇతర కమిట్‌మెంట్ల కారణంగా సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే డీఎస్పీతో చర్చించి, ఇద్దరి పరస్పర అంగీకారంతో నేపథ్య సంగీతం బాధ్యతలను తమన్‌కు అప్పగించినట్లు స్పష్టం చేసింది. ఇకపై ఈ చిత్రానికి పాటలను డీఎస్పీ అందిస్తుండగా, నేపథ్య సంగీతాన్ని తమన్ సమకూర్చనున్నారు. సినిమా నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉత్తమ ఫలితం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు ఒకే సినిమాకు పనిచేయడం అభిమానులకు పండగ లాంటి వార్త అని, థియేటర్లలో ఇది ఒక మర్చిపోలేని అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.



## అంచనాలు పెంచుతున్న 'మృత్యుంజయ్'

'మృత్యుంజయ్' .. అంటే మృత్యువును జయించినవాడు అని అర్థం. టైటిల్ పరంగా చూసుకుంటే ఇది చాలా కుతూహలాన్ని రేకెత్తించేదే అని చెప్పాలి. అలాంటి టైటిల్ తో ఇప్పుడు ప్రేక్షకులను పలకరించడానికి శ్రీవిష్ణు రెడీ అవుతున్నాడు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. సందీప్ గుణ్ణం - వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ సినిమాలో, శ్రీవిష్ణుకి జోడీగా రెబా మోనికా జాన్ కనిపించనుంది.


శ్రీ విష్ణు - రెబా మోనికా జాన్ కలిసి చేసిన రెండో సినిమా ఇది. గతంలో వీరి కాంబినేషన్ లో వచ్చిన 'సామజవరగమన' సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తరువాత రెబా మోనికా జాన్ ఒకటి రెండు తెలుగు సినిమాలలో అతిథి పాత్రలలో మెరిసింది అంతే. తమిళ .. మలయాళ సినిమాలతో మాత్రం బిజీగానే ఉంది. ఇక ఈ మధ్యనే కన్నడ సినిమాలను లైన్లో పెడుతోంది. ఈ నేపథ్యంలో ఆమె శ్రీవిష్ణుతో కలిసి ఈ సినిమా చేసింది. సస్పెన్స్ తో కూడిన క్రైమ్ థ్రిల్లర్ ఇది. ఒక పాప చుట్టూ కథ తిరుగుతుందని అంటున్నారు. ఆసక్తికరమైన కథాకథనాలతో .. అనూహ్యమైన మలుపులతో ఈ సినిమా కొనసాగుతుందని అంటున్నారు. కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం హైలైట్ గా నిలిచిందని చెబుతున్నారు. ఈ సినిమాతో శ్రీవిష్ణు - రెబా జోడీకి మరో హిట్ పడటం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 'క్రేజీ కల్యాణం'లో బాల్ రాజ్‌గా.




నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. హోలీ పండుగ సందర్భంగా 'క్రేజీ కల్యాణం' మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాల్ రాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో 'క్రేజీ కల్యాణం' సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## తమిళ అమ్మాయి కొరియా టూర్.. మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల




మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కినా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.



## పెళ్లి ప్రయత్నాల్లో పూజా తల్లితండ్రులు!

బుట్టబొమ్మ పూజాహెగ్డే వృత్తిగత జీవితం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ నుంచి సౌత్ కి మళ్లీ కంబ్యాక్ అయిన తర్వాత ఒక్కొక్కటిగా అవకాశాలు అందుకుంటుంది. టాలీవుడ్ పక్కన బెట్టినా కోలీవుడ్ మాత్రం అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది. ఈ క్రమంలోనే పూజాహెగ్డే పేరు మీడియాలో వైరల్ అవుతుంది. లేదంటే? అమ్మడు పేరు కనుమరుగైపోయేది. కోలీవుడ్ అవకాశాలతో మెల్లగా మళ్లీ టాలీవుడ్ లోనూ బిజీ అవ్వాలని చేయని ప్రయత్నం లేదు. పాత పరిచయాలతో మళ్లీ అవకాశాలు అందుకునే చర్యలు చేపట్టింది. ఇదంతా ప్రొఫెషనల్ లైఫ్.మరి అమ్మడి వ్యక్తిగత జీవితం ఎలా ఉంది? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పూజాహెగ్డే కి తల్లిదండ్రులు పెళ్లి కొడుకుని వెతికే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. అమ్మడి వయసు ఇప్పటికే 35 ఏళ్లు నిండటంతో పెళ్లి చేసుకోమని ఇంట్లో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తున్నారుట. కొన్ని నెలలలుగా ఈ ఒత్తిడి మొదలైన నేపథ్యంలో తాజాగా పెళ్లి విషయంలో సంబంధాలు చూడండని చెప్పిందిట. డాడ్ మంజునాథ్ హెగ్డే..మామ్ లతా హెగ్డే ఓ పెద్ద వ్యాపారవేత్త కుటుంబం నుండి సంబంధాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన బిజినెస్‌మెన్‌తో ఆమె పెళ్లి ఉండవచ్చని వార్తలొస్తున్నాయి. చాశ్రీంశీ =ఘుఃం - నటనకే పరిమితం కాదు.. నిర్మాణ రంగంలో హీరోయిన్ల కొత్త ట్రెండ్ మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. పూజాహెగ్డే మనసులో ఎవరైనా ఉన్నారా? లవ్..రిలేషన్ షిప్ అంటూ కొందరి పేర్లు గతంలోనే తెరపైకి వచ్చాయి. దివంగత నటుడు నవినోద్ మెహ్రా కుమారుడు, నటుడు రోహన్ మెహ్రా సన్నిహితంగా ఉంటుందనే ప్రచారం జరిగింది. వీరిద్దరూ పలుమార్లు ముంబైలో కెమెరా కంటికి చిక్కారు. 2024 ఏప్రిల్‌లో పూజా తల్లిదండ్రులతో కలిసి రోహన్ లంచ్‌కు వెళ్లడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. అటుపై -కిసీకా భాయ్ కిసీకా జాన్- షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ తోనూ ప్రేమలో ఉందనే ప్రచారం జరిగింది. పూజాహెగ్డే సోదరుడు రిషబ్ హెగ్డే పెళ్లికి సల్మాన్ అటెండ్ అవ్వడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. అలాగే కర్ణాటకకు చెందిన ఓ క్రికెటర్‌ను పెళ్లాడుతుందనే కథనాలు వైరల్ అయ్యాయి. చివరిగా బాలీవుడ్ యువ నటుడు ఇషాన్ క ట్టర్ తోనూ అమ్మడు సన్నిహితంగా దిగిన ఫోటోలు ఎన్నో సందేహాలకు తావిచ్చాయి. ఇద్దరు కలిసి ట్రిప్పులకు వెళ్లడం, సరదాగా గడపడం వంటివి చూసి సంథింగ్ సంథింగ్ నడుస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాలపై పూజాహెగ్డే ఏనాడు స్పందించకపోవడంతో? ఇవన్నీ కల్పిత కథనాలుగా బాలీవుడ్ మీడియా తుదిగా పేర్కొంది. ప్రస్తుతం పూజాహెగ్డే తమిళ, హిందీలో కలిపి నాలుగు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో దుల్కార్ సల్మాన్ హీరోగా ఓ తెలుగు సినిమా

# శక్తి టీం బృందాలచే అవగాహన కార్యాక్రమం ఏర్పాటు





**నంద్యాల క్రైం, మార్చి 5, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వ్యాప్తంగా అన్నీ స్కూల్లలో, కాలేజీలలో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది జిల్లా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల చిన్మయ మిషన్ విద్యాలయ హై స్కూల్ నందు గురువారం విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా తెలియజేయడంతో పాటు మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నాను. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలి తెలిపారు. నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

# బుగ్గన పల్లెగ్రామానికి చెందిన గొర్రెలు నీటిలో పడి దాదాపుగా 90 మృతి





**బేతంచెర్ల ప్రతినిధి, మార్చి 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారం రోజున,బేతంచర్ల మండలం బుగ్గనపల్లె గ్రామానికి చెందిన గొర్రెలు దాదాపుగా 90 గొర్రెలు బనగానపల్లె మండలం చెరువు పల్లె దగ్గర మేతకు వెళ్లి నీటిలో ఒకదానిపై ఒకటి పడి దాదాపుగా 90 గొర్రెలు మృతి చెందడంతో గొర్రెల యజమానులు చాలా ఆవేదన చెందారు,విషయం తెలుసుకున్న డోన్ మాజీ శాసన సభ్యురాలు కోట్ల సుజాతమ్మ హుటాహుటిన సంఘటన స్థలాం చెరువు పల్లె గ్రామానికి చేరుకొని, రైతులను ఓదార్చి సంబంధిత అధికారులను గొర్రెల మృతితో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా త్వరగా నష్టపరిహారం వచ్చేలా చేస్తానని గొర్రెల యజమానులకు చెప్పడం జరిగింది

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంక్ సాధించాలి

## మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 5)**



స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో గత ఏడాది కంటే ఈసారి మెరుగైన ర్యాంక్ సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ మార్గదర్శకాల అమలు మరియు సంబంధిత కార్యక్రమాల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నిర్దేశించిన 10 సూచికల్లో భాగంగా విజిబుల్ క్లీన్లినెస్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్, పారిశుధ్య సౌకర్యాలు, వాటర్ మేనేజ్మెంట్, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను శాతం వందకు వంద సాధించాలని సూచించారు. పట్టణాలు మరియు కర్నూలు నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని ఆమె తెలిపారు. ప్రతి దుకాణం వద్ద తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు వేర్వేరు డబ్బాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటింటికి చెత్త సేకరణ వంద శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫుట్‌పాత్‌ల మరమ్మతులు, పట్టణ సుందరీకరణ పనుల్లో వేగం పెంచి పురోగతి సాధించాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాలు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో

## మహిళల భద్రతపై ప్రత్యేక వీడియోల ప్రదర్శన ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 5)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళలు, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మహిళా సాధికారత మరియు మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించిన ప్రత్యేక వీడియోలను ప్రదర్శిస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.
ఈ సందర్భంగా గురువారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థినులకు మహిళల సాధికారత, మహిళలు మరియు పిల్లల భద్రతకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. మహిళల హక్కులు, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి



అంశాలపై విద్యార్థులకు వివరించారు.
విద్యార్థినులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు. అలాగే డయల్ 112, డయల్ 1098, సైబర్ క్రైమ్




హెల్ప్‌లైన్ నంబర్ 1930 వంటి అత్యవసర సేవలపై కూడా అవగాహన కల్పించారు.
మహిళలపై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు పోలీసులు సూచనలు చేశారు.

# మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

## ఏప్రిల్ 1 వరకు పరీక్షల నిర్వహణ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

## అవాంఛనీయ సంఘటనలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 5)**
జిల్లాలో ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.
గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎవరూ మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాల లోపలికి తీసుకురాకూడదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో పాత సామాన్లు తొలగించి గదులను శుభ్రంగా ఉంచాలని, విశాలంగా గాలి, వెలుతురు వచ్చేలా చూడాలని సూచించారు. విద్యార్థులు కింద కూర్చుని పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉండకూడదని, అన్ని కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు.



గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా పెద్ద అక్షరాలతో ముద్రించి అతికించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగాలని, వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, వంద మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 34 పోలీస్ స్టేషన్లను స్టోరేజ్ పాయింట్లుగా గుర్తించినట్లు తెలిపారు. పరీక్ష సమయం



ముగిసిన వెంటనే ఆన్సర్ షీట్లను పోస్టాఫీసుకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ఈసారి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 33,796 మంది, ప్రైవేట్ విద్యార్థులు 1,975 మంది కలిపి మొత్తం 35,771 మంది హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో 160 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందులో 8 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు కలెక్టర్‌కు వివరించారు.
ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా. భాస్కర్ రాజు, డీపీవో భాస్కర్, డీటీసీ శాంత కుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల దశ మారుతోంది

## వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాం

## ముస్తాబు కార్యక్రమంతో పిల్లల్లో ఆసక్తి

## అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి సంధ్యారాణి

**అమరావతి,మార్చి 05 - (రిపబ్లిక్ న్యూస్)** -ఇప్పుడు అంగన్‌వాడీలకు స్టేషన్ రికగ్నిజైషన్ ఉండటంతో అందరూ సెంటర్లకు వస్తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. 'ముస్తాబు' కార్యక్రమంతో అంగన్‌వాడీల్లోని పిల్లలు కూడా చక్కగా చదువుకొంటున్నారని మంత్రి సంధ్యారాణి వివరించారు. అసెంబ్లీ 14వ రోజు గురువారం అంగన్‌వాడీల అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా పాక్షికంగా పూర్తయిన అంగన్‌వాడీ భవనాల అంశంపై పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఈ విషయంపై తెలుగుదేశం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. అంగన్‌వాడీల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని తాము వెళ్లినప్పుడు ఆయా కేంద్రాల్లో ఐదుగురు మాత్రమే ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ఇది భారీ కార్యక్రమమని.. చాలా మందికి ఉపాధి కల్పించిందని తెలిపారు. కడియం మండలంలో స్థానిక సంస్థల నిధులతో అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు ఏర్పాటు చేశారని గోరంట్ల బుచ్చయ్య ప్రస్తావించారు. అలాగే ఇదే అంశంపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా 55,746 అంగన్‌వాడీ కేంద్రాల్లో 21,756 సొంత భవనాలు, 10,556 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయని వివరించారు. 23,424 కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని... వాటిని అమలు చేస్తున్నామని, వాటిలో కొన్ని భవనాలు నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. 2922 భవనాల నిర్మాణాలను అమలు చేశామని.. వీటిలో 948 అంగన్‌వాడీ భవనాలు పూర్తి దశలో ఉన్నాయని.. వాటికోసం రూ.4కోట్లు విడుదల అయ్యాయని చెప్పుకొచ్చారు. రూ.193 కోట్లు ఉంటే అన్ని అంగన్‌వాడీ భవనాలు పూర్తిచేయగలుగుతామని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 62 సంవత్సరాలు పూర్తయితే వారికి గ్రాట్యూటీ



ఇస్తామని స్పష్టం చేశారు. రాగి, జొన్నలను కూడా ఆహరంగా అందిస్తున్నామని తెలిపారు. 547 కేంద్రాలు రిపేర్లలో ఉన్నాయని, 9240 కేంద్రాల్లో టాయిలెట్స్, 11,400 కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పించామని అన్నారు. అంగన్‌వాడీల్లోని పిల్లలు బరువు పెరుగుతున్నారో లేదో చూసుకొనే బాధ్యత కూడా టీచర్లకు, ఆయాలకు అప్పగిస్తున్నామని వెల్లడించారు. అంగన్‌వాడీల్లోని పిల్లల హాజరు.. గతంలో 70శాతం ఉంటే.. ఇప్పుడు 93శాతం ఉందన్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఏపీ ఉందని చెప్పుకొచ్చారు. 20వేల కేంద్రాలకు ఇండక్షన్ స్టౌలు ఇచ్చామని తెలిపారు. ఇండోర్ గేమ్స్, చార్ట్‌లు, పిల్లలకు ఈ ఏడాది అందించామని వెల్లడించారు. అంగన్‌వాడీలకు గతంలో రూ.4200 జీతం ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.11,500 జీతం పెంచామని మంత్రి సంధ్యారాణి తెలిపారు. తమ ప్రభుత్వం అంగన్‌వాడీలకు మూడు సార్లు జీతం పెంచిందని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీలు పది డిమాండ్లు అడిగితే వాటిలో 9 పూర్తి చేశామని తెలిపారు. రూ.75 కోట్లతో 5జీ ఫోన్లను అంగన్ వాడీలకు ఇచ్చామని వివరించారు. జనాభా ప్రాతిపదికన కొత్త అంగన్‌వాడీలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంగన్‌వాడీల అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి సంధ్యారాణి మాటిచ్చారు.

# మార్చి 8న కర్నూలు జిల్లాలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## మహిళా పారిశ్రామిక వేత్తలకు సన్మానం

## లబ్ధిదారులకు మెగా చెక్కులు

## అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 5)**
మార్చి 8వ తేదీన జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో మహిళా దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన మహిళలు, మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రశంసాపత్రాలతో సన్మానించాలన్నారు. అలాగే వివిధ



ప్రభుత్వ శాఖల ద్వారా లబ్ధి పొందిన మహిళలకు యూనిట్ల ఏర్పాటు, రుణాల మంజూరు కార్యక్రమంలో భాగంగా మెగా చెక్కులు అందజేయాలని సూచించారు.
"లక్ష మంది లక్షాధికారులు" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సుమారు 3 వేల మంది మహిళా వ్యాపారవేత్తలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ శాఖల సేవలు, పథకాలపై అవగాహన కల్పించేలా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.
మార్చి 8న ఆదోనిలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్‌ను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద ఎమ్మిగనూరులో సెర్ప్ ద్వారా మంజూరైన చేనేత క్లస్టర్‌ను కూడా ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారని వెల్లడించారు.
జిల్లాలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఐసిడిఎస్ పీడీ విజయ, ఇండస్ట్రీస్ జీఎం అశోక్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com